# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


## టూరిజంకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోన్న కూటమి ప్రభుత్వం మంత్రి నిమ్మల రామానాయుడు

రాజమండ్రి,రాజమండ్రి లో జరిగిన అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ తూర్పు పర్యాటకానికి సింహ ద్వారం గా ఉన్న రాజమహేంద్రవరం చారిత్రాత్మక వైభవాన్ని, ప్రపంచ వ్యాప్తం చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్ట్ తీసుకురావడం శుభపరిణామమని అన్నారు.2014 లో రాష్ట్ర విభజన కంటే, 2019-24 మధ్య 5 ఏళ్ళ పాలన వల్లే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. రాష్ట్రాన్ని విధ్వంసం నుండి నిర్మాణం వైపు నడిపించే దిశ లో కూటమి ప్రభుత్వం టూరిజానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.





PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 27-06-2025 సంపుటి : 07 సంచిక : 50 పేజీలు : 8 వెల : రూ 1-00


# మోదీ విజన్, చంద్రబాబు ప్లానింగ్‌తో ఏపీ అభివృద్ధి



విజయవాడ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు.డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.ఎమర్జెన్సీపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. '1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షమందికిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుంది. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపం లేకుండా ఉండటం చాలా దురదృష్టకరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్, వంటి ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తుచేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం' అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

# రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తాం: సీఎం చంద్రబాబు



గుంటూరు: రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(గురువారం) గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు.అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ధి పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు సీఎం చంద్రబాబు.మద్యం ఆదాయంలో రెండు శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మేవారి ఆస్తులు కూడా జప్తు చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయిపై పోరాడితే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని గుర్తుచేశారు. డ్రగ్స్ నిర్మూలన కోసం సినీ సెలబ్రిటీలు ముందుకురావాలని కోరారు. గంజాయి వేరే ప్రాంతాలనుంచి తీసుకువచ్చి ఏపీలో అమ్మినా వదిలేది లేదని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు..



పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టు )కు ఇవాళ(గురువారం) ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ( శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు కందుల దుర్గేష్ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు.

**యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు..** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

**టూరిజం స్పాట్‌గా హేవలాక్ రైల్వే వంతెన..** రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు.

**పటిష్ట భద్రత ఏర్పాట్లు...** అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

## ప్రధానికి సీఎం లేఖ.. రైలు చార్జీలు పెంచొద్దు




చెన్నై: రైలు టిక్కెట్ ధరలు జూలై నెల ఒకటో తేదీ నుంచి స్వల్పంగా పెంచేందుకు రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌స్పందించారు. ఈ మేరకు ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ విషయంపై ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.భారతీయ రైల్వే అనేది పేద, మధ్యతరగతి ప్రజలకు కేవలం ఒక ప్రయాణ సౌకర్యం మాత్రమేకాకుండా, వారి జీవితాల్లో ఒక అంతర్భాగమన్నారు. ఇదిలావుంటే, తాను చెన్నై నుంచి కాట్పాడికి రైలులో ప్రయాణించగా, కాట్పాడి ప్రజలు స్వాగతం పలకడం ఆనవాయితీ అన్నారు. అయితే, ఈసారి ప్రజల్లో అంత ఉత్సాహం కనిపించలేదన్నారు.దీనికి కారణం వచ్చే నెల నుంచి రైల్వే చార్జీలు పెంచబోతున్నారనే విషయం వారిని తీవ్రగా కలచివేస్తుందనే విషయాన్ని గ్రహించానన్నారు. ఈ పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలపై రైలు చార్జీలను పెంచి ప్రయాణ భారాన్ని మోపొద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్‌లకు ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే అభివృద్ధి సాధ్యం: పురంధేశ్వరి

అమరావతి జూన్ 26 వికసిత్ భారత్ లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగం అని బిజెపి ఎంపి పురంధేశ్వరి తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే అభివృద్ధి సాధ్యమని ఆనాడు చెప్పామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, అమరావతి, పోలవరం ఇలా అన్నింటిలో కేంద్రం సహకారం అందిస్తోందని, అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలియజేశారు. చారిత్రక ప్రాధాన్యత గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్రం సాయమందిస్తోందని పురంధేశ్వరి పేర్కొన్నారు.


# రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తాం: సీఎం చంద్రబాబు

గుంటూరు: రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(గురువారం) గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు.అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ధి పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు సీఎం చంద్రబాబు.మద్యం ఆదాయంలో రెండు శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మేవారి ఆస్తులు కూడా జప్తు చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయిపై పోరాడితే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని గుర్తుచేశారు. డ్రగ్స్ నిర్మూలన కోసం సినీ సెలబ్రిటీలు ముందుకురావాలని కోరారు. గంజాయి వేరే ప్రాంతాలనుంచి తీసుకువచ్చి ఏపీలో అమ్మినా వదిలేది లేదని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# అందులు లోకాన్ని చూసే విధంగా సైన్స్ అభివృద్ధి చెందుతుంది.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే నా ధ్యేయం. సహాయం చేయడంలోనే ఎంతో ఆనందం ఉంటుంది. డాక్టర్ శంకర్ శర్మ..

విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి.నిండు నూరేళ్లు జీవించేలా డాక్టర్ శంకర్ శర్మ కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి. సీనియర్ జర్నలిస్టు మిసాల రామస్వామి కోరారు.పేదలకు సేవ చేసేందుకు శ్రీమంతులు ముందుకు రావాలి అని సమాజ అభివృద్ధికి పాటుపడాలని, సమాజంలో ధర్మం రక్షింపపడాలని, పర్యావరణ కాలుష్య నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా పాటుపడాలని కోరారు. ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయం మీడియా రూమ్ దగ్గర సమాజ సేవకులు గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ లివర్ స్పెషలిస్ట్ ప్రముఖ వైద్యులు శంకర్ శర్మ పుట్టినరోజు సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మిసాల రామస్వామి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు, పోలీస్ రెవెన్యూ సిబ్బందికి కంటి అద్దాలను డాక్టర్ శంకర్ శర్మ పంపిణీ చేశారు. అనంతరం అనంతరం సమాజ సేవకులు డాక్టర్ శంకర్ శర్మ పుట్టినరోజు సందర్భంగా జర్నలిస్టులు మిసాల రామస్వామి జాకీర్ శ్రీనివాసులు పూలమాల తో ఘనంగా సన్మానం చేశారు అనంతరం డాక్టర్ శంకర్ శర్మ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగాసీనియర్ జర్నలిస్టు మిసాల రామస్వామి మాట్లాడుతూ డాక్టర్ శంకర్ శర్మ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని, సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళుతున్న సేవకునికి ఉన్నత పదవులు పొందేలా భగవంతుడు ఆశీర్వదించాలని కోరారు.

# సంపాదకీయం

శుక్రవారం 27-06-2025

## ఇరాన్ కర్మ ఫలితం అనుభవిస్తోందా....

16 ఏళ్ల అత్యాచార బాధితురాలి శాపమే ఇరాన్ ని పట్టిపీడిస్తోందా? సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఎంతవరకూ కరెక్ట్? శాపాలు తగులుతాయా అసలు? భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన కర్మ ఫలం అంటే ఇదేనా?16 ఏళ్ల అతేఫా సహాలేహ్ కి ఇరాన్ కోర్టు ఉరిశిక్ష విధించింది,అందరూ చూస్తుండగా బాలికను బహిరంగంగా ఉరితీశారు. ఆమె తప్పు చేయలేదు..పైగా బాధితురాలు.అత్యంత పాశవికంగా అత్యాచారానికి గురైందిజఆమెకు న్యాయం చేయాల్సిందిపోయి ఉరితీశారుఈ ఘటనతో ఇరాన్ దేశం మొత్తం అట్టుడికింది..ఇంత దారుణమా అని ప్రపంచ దేశాలన్ని బాలికకు మద్దతుగా గొంతెత్తాయి...రెండు దశాబ్దాల క్రితం ఇరాన్ న్యాయస్థానం అమలు చేసిన ఉరిశిక్ష సంచలనం రేపిందిమళ్లీ ఇప్పుడు ఆ విషయాన్ని మరోసారి గుర్తుచేసుకుంటున్నారు నెటిజన్లు...నిండు సభలో ద్రౌపదిని అవమానించినందుకు ప్రతిగా కురుక్షేత్ర సంగ్రామం జరిగింది. మహిళను అవమానించిన వారుమాత్రమే కాదు చూస్తూ ఊరుకున్నవారు కూడా అంతమైపోయారు మాయావిగా వచ్చి సీతాదేవిని ఎత్తుకెళ్లిన రావణుడికి, లంకేయులకు ఎలాంటి గతి పట్టిందో రామాయణంలో ఉందిఇప్పుడు ఆ బాలికకు జరిగిన అన్యాయమే..ఇరాన్ ను శాపమై పట్టిపీడిస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఆ బాలికకు చేసిన అన్యాయానికి ఇన్నేళ్ల తర్వాత తగిన మూల్యం చెల్లించుకుంటోంది. ఇజ్రాయెల్ దాడులతో వందలమంది ఇరానియన్ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారంటే ఆ 16 ఏళ్ల బాలిక శాపమేనా అని సోషల్ మీడియాలో డిస్కషన్ జరుగుతోంది. 2004లో జరిగిన ఈ సంఘటన తర్వాత నుంచి ఇరాన్ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ప్రస్తుత పరిస్థితి కూడా ఈ కోవకే చెందుతుందని ఆనాడు జరిగిన సంఘటనను మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. ఇరాన్ లో నేకా నగరానికి చెందిన అతేఫా సహాలేహ్ కి పవిత్రతకు వ్యతిరేకంగా నేరం చేసిందంటూ మరణశిక్ష విధించారు. వాస్తవానికి ఇతర దేశాల్లో అత్యాచారానికి గురైతే బాధితురాలిగా పరిగణిస్తారు. కానీ ముస్లిం దేశం అయిన ఇరాన్ లో కన్యత్వాన్ని కోల్పోయినందుకు ఆమె దోషిగా నిలబడాల్సి వచ్చింది. కనీసం ఆమె ఆవేదన ఏంటో చెప్పుకునే అవకాశం కల్పించకుండానే నేరస్థురాలిగా తీర్మానించారు. అప్పటికీ ఆమె హిజాబ్ తొలగించి తన బాధను చెప్పుకునే ప్రయత్నం చేసింది కానీ దాన్ని కూడా తప్పుగా పరిగణించింది న్యాయస్థానం. ఉరిశిక్ష విధించడమే కాదు బహిరంగంగా అమలుపర్చారు.అతేఫా సహాలేహ్ చిన్నప్పుడే తల్లిదండ్రులను ఓ ప్రమాదంలో కోల్పోయింది. సోదరుడు నదిలో పడి చనిపోయాడు. అమ్మమ్మ తాతయ్య దగ్గర పెరిగింది అతేఫా. కుటుంబ సభ్యులంతా కూలికోసం ఇంటికి దూరంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంట్లో ఒంటరిగా ఉండేది 15 ఏళ్ల అతేఫా. ఇది గమనించాడు పక్కింట్లో ఉన్న 51ఏళ్ల అలీ. ఒంటరిగా ఉన్న ఆమెను అత్యాచారం చేయడమే కాదు ఈ విషయం ఎవరితో అయినా చెబితే చంపేస్తానని బెదిరించి వందలసార్లు శారీరికంగా హింసించాడు. ఆ బాధను భరించలేకపోయిన అతేఫా పోలీసులను ఆశ్రయించింది. ఇదే ఆమెకు శాపమైంది. కన్యత్వాన్ని పోగొట్టుకున్న మహిళ..షరియా చట్టం ప్రకారం బాధితురాలు కాదు నేరస్తురాలు. ఈ నేరం కిందే ఆమెను జైల్లో పెట్టారు. అక్కడ కూడా లైంగిక వేధింపులకు గురైంది అతేఫా సహాలేహ్. ఈ విషయం న్యాయస్థానం వరకూ చేరింది కానీ ఆమెకు న్యాయం జరగలేదు సరికదా కన్యత్వాన్ని కోల్పోయిన నేరం కింద ఉరితీశారు. అతేఫా సహాలేహ్ ని ఉరితీసేనాటికి ఆమె వయసు 22 ఏళ్లని , వ్యభిచార నేరానికి పాల్పడిందని కోర్టు చెప్పింది. కానీ ఆమె వయసు 16 సంవత్సరాలు అని కొందరి వాదన. ఇరానియన్ చట్టాల ప్రకారం 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్నవారిని ఉరితీయకూడదు. అతేఫా సహాలేహ్ విషాద గాథను ఓ వ్యక్తి ఎక్స్ లో పోస్ట్ చేశాడు. అతేఫాను ఉరితీసినప్పటి నుంచీ ఇరాన్ ప్రజలకు శాంతి లేదని పోస్ట్ లో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇరాన్ లో పరిస్థితికి కూడా ఆ బాలిక శాపమే కారణం అనే చర్చ జరుగుతోంది. అతేఫా కథ విన్నవారంతా ఇదేం న్యాయం? ఇదెక్కడి చట్టం? ఇంత అన్యాయమా? ఆమె శాపం తగిలింది అనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదంటున్నారు. శాపాలు, పాపాలు తగలడంలో వాస్తవం ఎంత అంటే ప్రూవ్ చేసే సాక్ష్యాలు లేకపోవచ్చేమో..కానీ చేసిన కర్మకు తగిన ఫలితం అనుభవించక తప్పదని భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. మరోవైపు శాంతి పరిస్థితులు ఏర్పడినందుకు ఇరాన్ మాత్రం అణ్వాయుధాల ప్రస్తావనే చేయొద్దని అమెరికా హెచ్చరించింది. ఇదే విషయాన్ని ట్రంప్ ప్రకటించారు. అయితే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయలేదనే డోనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ అణుశక్తి సంస్థ తోసిపుచ్చింది. ఇరాన్ అణు కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా తిరిగి ప్రారంభమవుతుందని, యురేనియం సుసంపన్నతను తిరిగి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ యుద్ధ వాతావరణంతో ఇరు దేశాలు భారీగానే నష్టపోయాయి. 24 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోగా వెయ్యిమందికిపైగా గాయాలు పాలయ్యారు. ఆస్తినష్టం సరేసరి. 974 మంది ఇరానియన్లు మృతి చెందగా.. మూడు వేలకుపైగా ప్రజలు గాయపడ్డార. భారీగా ఆస్తులు ధ్వంసం అయ్యాయి. వీటికి తోడు వేల మంది విదేశీయులు అక్కడి నుంచి తరలిపోయారు. ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య పరిస్థితులు చక్కబడటంతో చాలా దేశాలు తమ గగన తలాలను తెరుస్తున్నాయి. గల్ఫ్ దేశాలన్నీ మంగళవారం ఉదయానికి సాధారణ విమాన సేవలు పునరుద్ధరించాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత, ఇజ్రాయెల్ రక్షణ దళం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు కార్యాలయాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేసింది. ఇరాన్ కూడా తమ గగనతలాన్ని తిరిగి తెరిచింది.

# మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

రాయచోటి, జూన్ 26;విద్యార్థులు యువకులు మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని మా అలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు బుగ్గిపాలు అవుతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో విద్యార్థులతో కలసి అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో కలిసి పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మత్తు వల్ల నాశనం అయ్యే జీవితాలను కాపాడేందుకు రాయచోటి పట్టణంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో శివాలయం సెంటర్ నుండి నేతాజీ సెంటర్ వరకు మత్తుపదార్థాల నివారణకు అవగాహన కల్పిస్తూ యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రిరాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రతిభ జూనియర్ కలశాల విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమాజాన్ని మత్తు వలన దూరంగా ఉంచే లక్ష్యంతో నడిపిన ఈ ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.మండలంలోని బోర్రెడ్డిగారి పల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి స్వగ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి వందలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను మంత్రి గారికి వినిపించారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విన్న మంత్రి తగిన సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలను సమర్థవంతంగా నెరవేర్చే దిశగా తన శ్రమను అంకితపెడతానని మంత్రి తెలిపారు.రాయచోటి పట్టణం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ నందు లక్కిరెడ్డిపల్లెకి వచ్చిన నూతన ఎమ్మార్వో క్రాంతి కుమార్ మరియు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వందలాది మంది ప్రజలు హాజరై తమ సమస్యలు మంత్రి వివరించారు. ఉదయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఒక్కొక్కరి సమస్యను ఓపికగా విన్న మంత్రి, సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశించారు.ప్రతి ఒక్క సమస్యను పరిశీలిస్తూ, వాటికి తక్షణ పరిష్కారాలు

సూచించిన మంత్రి చొరవ ప్రజల్లో విశ్వాసం నింపింది. ప్రజల మేలు కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి సేవా దృక్పథం ప్రజల్లో హర్షాతిరేకాన్ని కలిగించింది.కోట్టమడ్డి గ్రామానికి బస్సు సౌకర్యం కోసం స్థానిక టీడీపీ నాయకుడు సేనివారపు మోహనరెడ్డి గారు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డివారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అర్జీ అందగానే మంత్రి గారు వెంటనే స్పందించి కడప డిపో మేనేజర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించి, 11 బెటాలియన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం తక్షణమే బస్సు సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన మంత్రి గారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ఏజీఎం డి. రమణయ్య, లాయర్ ఈశ్వర్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, పెమ్మాడపల్లి సర్పంచ్ వాసు, మారుతి శంకర్, లాయర్ నాగమణి, చంద్రశేఖర్, భరత్ కుమార్, రామకృష్ణ, విలేఖరి, బీజేపీ నాయకులు శివప్రసాద్, జీవానందం, ఎర్రగట్టు నాగేశ్వర, వీరాంజనేయులు, రవిశంకర్, బీసీ పోరాట సమితి కార్యదర్శి పి. శ్రీనివాసులు, రాంప్రసాద్, ఎల్ఐసి చిన్నప్ప, శ్రీరాములు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. వేదిక ప్రతినిధులు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి గారితో చర్చించారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి



ఉప్పల్ జూన్ 26 : సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి అని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ అన్నారు. నాచారంలోని ఇందిరానగర్ లో 25 లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ గురువారం పరిశీలించారు. చాలా కాలం వేచి ఉన్న తర్వాత వీధుల్లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసి, రోడ్లు కూడా వేయిస్తున్నందుకు స్థానిక బస్తీ వాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇందిరానగర్ లోని అన్ని వీధులు దాదాపుగా భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తిచేసి సిమెంట్ రోడ్లు కూడా వేయించడం జరిగిందన్నారు. ఇంద్రానగర్ మొదటి లెఫ్ట్ వీధి అలాగే ఇందిరానగర్ స్టార్టింగ్ లో పాడైన రోడ్డు స్థానంలో కూడా కొత్త సిమెంటు రోడ్లు తొందర్లోనే వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజెన్ శేకర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, ఆమీర్, జాకీర్, జానీ, అహ్మద్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలు వాడితే భవిష్యత్ అంధకారమే : జడ్జి ఎన్.ప్రశాంతి




మధిర, జూన్ 26 : యువత మాదక ద్రవ్యాలు వాడితే భవిష్యత్ అంధకారమేనని, కావునా వాటిని వాడకుండా ఉండాలని మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎన్.ప్రశాంతి అన్నారు. గురువారం మాదక ద్రవ్యాల వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుపాడులో షేర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. డ్రగ్స్ తయారు చేయడం, రవాణా చేయడం, వినియోగించడం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లల అలవాట్లను తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో గమనించాలన్నారు. వారు చెడు వ్యసనాల వైపు మళ్లకుండా మొదట్లోనే గుర్తించాలన్నారు.యువత సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని, నేరాల్లో ఇరుక్కుని తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఉద్యోగులు, ప్రజలు మాదక ద్రవ్యాలు వాడే వాళ్లని ప్రోత్సహించవద్దని, ఒకవేళ వాడిన వారు మారడానికి ఉన్న అవకాశాలు అన్నింటినీ పరిశీలించి వారికి అవగాహన కల్పించాలన్నారు. మారకద్రవ్యాలు విక్రయిస్తూ పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు గోపాలరావు, స్థానిక మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీమ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చావలి రామరాజు, పారాలీగల్ వాలంటీర్స్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

**సబ్బులకోసం ఎగబడ్డ జనాలు**

మంచిర్యాల:ఇల్లు కాలి ఒక్కడు ఏడిస్తే... ఇంట్లో ఉన్నది దోచుకెళ్ళడానికి ఏం లేకపాయే అని ఏడ్చినట్టు ఉంది కొందరి తీరు... మంచిర్యాల జిల్లాలో కొందరి వ్యవహారం ఇలాంటి సామెత లాగే నే అనిపిస్తుంది... మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మున్సిపాలిటి పరిధిలోని ఇటిక్యాల సమీపంలో జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరికి గాయాలు అయ్యాయి. ఎదురెదురుగా ఢీకొన్న లారీలు నుజ్జు నుజ్జు అయ్యాయి. అయితే ఇందులో ఒక లారీ సంతూరు సబ్బుల లోడ్ తో వెళ్తున్న లారీ ప్రమాదానికి గురయ్యింది. దీంతో సబ్బులు బయట పడ్డాయి,

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే తలసాని



బేగంపేట్, జూన్ 26 : ఓల్డ్ కస్టమ్ బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్ బస్తీ మొత్తం అధికారులతో కలిసి కాలినడకన పర్యటించారు. ప్రధానంగా బస్తీలో రోడ్లు, సీవరేజ్ సమస్య గురించి ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు తీసుకొచ్చారు. రోడ్లు మొత్తం అధ్వాన్నంగా మారాయని, సీవరేజ్ లైన్ సక్రమంగా లేకపోవడం వలన వర్షం కురిస్తే రోడ్లపై నీరు నిలిచిపోతుందని స్థానికులు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలోనే రోడ్లను మంజూరు చేయించడం జరిగిందని, కానీ కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి పనులు రద్దు అయ్యాయని గుర్తు చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అవసరమైన చోట్ల నూతన రోడ్ల నిర్మాణం, సీవరేజ్ లైన్‌ల ఏర్పాటు కోసం వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బస్తీలో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరగా, అవసరమైన ప్రాంతాలలో స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బస్తీ వాసుల అవసరాల దృష్ట్యా కమిటీ హాల్‌పై మరో ఫ్లోర్ నిర్మించాలని ఎమ్మెల్యేను స్థానికులు కోరగా, చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని స్థానిక మహిళలు తెలపగ, పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి ఖబరస్థాన్ వద్దకు చేరుకొని పరిశీలించారు. ఇక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని అక్కడి నుండే నార్త్ జోన్ జోనల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. అంతకు ముందు బ్రాహ్మణ వాడిలో లైన్ 1లో రూ. 8 లక్షలు, మెయిన్ రోడ్‌లో రూ. 13 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శేఖర్ ముదిరాజ్, అఖిల్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : బొట్ల యాదయ్య

మోటకొండూరు, జూన్ 26 : పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గాలికి వదిలేసిందన్నారు. రైతన్నలు రైతు భరోసా అందుతుందని ఆశిస్తే, చివరకు నిరాశ మిగిలిందన్నారు. ఇప్పటికైనా ఏకకాలంలో రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని, లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదని పేదలను దోచుకునే పాలన అన్నారు. రైతు భరోసా, ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు.రైతులకు ఏం చేశారని సంబురాలు జరుపుకుంటున్నరని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ నాయకులకు తప్పా అర్హులైన పేదలకు అందడం లేదన్నారు. పథకాల అమలు తీరును ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రైతన్నలు సంతోషంగా ఉన్నారని, సకాలంలో పెట్టుబడి సాయం, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, పండించిన పంటలకు మద్దతు ధర అందజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్, మండల మాజీ అధ్యక్షుడు దూదిపాల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు ఎగ్గడి కృష్ణ, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు బీస కృష్ణంరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజకీయంగా సైడ్ చేసినట్టేనా

రాజమండ్రి, జూన్ 26, (న్యూస్ పల్స్)సీనియర్ తెలుగు దేశం పార్టీ నేత అయిన గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ఇదే ఎమ్మెల్యేగా ఆఖరి అవకాశమని పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతుంది. ఆయన వయసు ఇప్పటికే దాటి పోవడంతో పాటు తెలుగుదేశం పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడంతో వచ్చే ఎన్నికల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరికి టిక్కెట్ దక్కడం కూడా కష్టమేనంటున్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఏదైనా పెద్దల సభకు పంపవచ్చన్న సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు మాత్రమే కాకుండా 2029 ఎన్నికల్లో ప్రధానంగా యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇప్పటికే పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఇప్పటికే యనమల రామకృష్ణుడి వంటి దిగ్గజ నేతలనే పక్కన పెట్టింది. దీంతో గోరంట్ల బుచ్చయ్య చౌదరిని రాజకీయంగా సైడ్ చేస్తారేమోనన్న టాక్ బలంగా వినిపిస్తుంది. రాజకీయాల్లో సీనియర్ నేతగా ఆయన అందరికీ సుపరిచితుడే. ప్రకాశం జిల్లా నుంచి తూర్పు గోదావరి జిల్లాకు వచ్చి స్థిరపడిన కుటుంబమయినప్పటికీ రాజకీయంగా బుచ్చయ్య చౌదరి నిలదొక్కుకున్నారు. కమ్మ సామాజికవర్గం నేతగా ఉన్నప్పటికీ కాపులు, బీసీలు బలంగా ఉన్న చోట ఆయన అన్నిసార్లు విజయం సాధించారంటే ఆయన పట్టుదలకు, రాజకీయ చాణక్యానికి నిదర్శనమని చెప్పాలి. ఆయన పోటీ చేసినప్పుడు గెలుపులు అత్యధింగా ఉంటాయి. ఓటమి అనేది చాలా తక్కువ సార్లు ఉంది. రాజమండ్రి పట్టణ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు గెలిచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి రాజమండ్రి రూరల్ కు వెళ్లి పోటీ చేసినా రెండు సార్లు విజయం సాధించారు. దాదాపు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బుచ్చయ్య చౌదరి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. నాడు టీడీపీ ఆగస్టు సంక్షోభంలో ఎన్టీఆర్ వెంట నిలిచిన బుచ్చన్న తర్వాత పరిణామాల మేరకు చంద్రబాబు పక్షాన చేరారుఅయితే తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మంత్రి యోగం దక్కలేదు. ఆయనకు సామాజికవర్గమే కారణమయింది. ప్రాంతమే శాపంగా మారింది. తూర్పు గోదావరి జిల్లా నుంచి ఎన్నికైన ఎమ్మెల్యల్లో కాపులు, బీసీలకు మాత్రమే కేబినెట్ లో అవకాశం కల్పిస్తుండటంతో గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాలుగు సార్లు ఎప్పుడూ ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. అయినా బుచ్చయ్య చౌదరి ఆశతో ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ప్రతి సారీ బుచ్చన్నకు నిరాశే ఎదురవుతుంది. మొన్నటి ఎన్నికల్లోనూ రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం

ఆదిరెడ్డి కుటుంబానికి ముందుగానే ఫిక్స్ కావడంతో రూరల్ పై చివర వరకూ టెన్షన్ నడిచింది. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా కందుల దుర్గేష్ పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. అయితే పవన్ కల్యాణ్ కు, దుర్గేష్ కు సర్ది చెప్పి ఆయనను నిడదవోలుకు షిఫ్ట్ చేయడంతో గోరంట్లకు చివరకు టిక్కెట్ దక్కింది. ఎమ్మెల్యేగా గెలిచినా కానీ ఆయన అనుకున్నది జరగలేదు. పార్టీని నమ్మకమైన నేతగా పేరున్న గోరంట్ల బుచ్చయ్యచౌదరిని ఈసారి కూడా పక్కన పెట్టారు. అంటే ఆయన తనకు ఇదే చివరి ఎన్నిక అని పదే పదే ఎన్నికల ప్రచారంలో చెబుతూ వస్తున్నారు. అంటే గోరంట్ల బుచ్చయ్యచౌదరి కల నెరవేరదా? అన్న అనుమానం ఆయన అనుచరుల్లో బయలుదేరింది. గోరంట్ల కూడా గత ఎన్నికల ప్రచారంలో ఇదే తన చివరి ఎన్నిక అని ఇక పోటీ చేయబోనని చెప్పడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. ఆయనకు ఈ దఫా విస్తరణలోనైనా కేబినెట్ లో అవకాశం కల్పించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోవడం మాట అటుంచి ఆయన పోటీ చేయడానికి ఇష్టపడటంలేదని చెబుతున్నారు.

# ఇంటింటికి తొలి అడుగు

విజయవాడ, జూన్ 26,ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ అంతే. ఒకరు ప్రారంభించిన కార్యక్రమాన్ని మరొకరు మొదలు పెడతారు. ఆ కార్యక్రమం సక్సెస్ అయిందా? లేదా అన్నది చూడరు. 2019 ఎన్నికల్ల వైసీపీ గెలిచిన తర్వాత అనేకసంక్షేమ పథకాలను అమలు చేసింది. దాదాపు రెండున్నర లక్షల కోట్ల రూపాయల డబ్బులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో వైసీపీ ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యేలను గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేసింది. గడప గడపకు ప్రభుత్వం అని పేరుపెట్టింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే డిజైన్ తో టీడీపీ కార్యక్రమాన్ని సిద్ధం చేసింది. ఇంటింటికి తొలి అడుగు విజయయాత్రగా నామకరణం చేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సి ఉంటుంది. సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే చాలా వరకూ అమలు చేశామని, పింఛను నాలుగు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం, తల్లికి వందనం పథకం కింద పదమూడు వేల రూపాయలను ఒక్కొక్కరికి ఇవ్వడంతో పాటు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళల ఉచిత బస్సు అమలు చేస్తామని చెప్పడం వంటివి చేయాలని చంద్రబాబు ఎమ్మెల్యేలకు, ప్రజప్రతినిధులకు చెప్పారు. జులై ఒకటో తేదీ నుంచి అన్ని నియోజకవర్గాల నుంచి క్షేత్రస్థాయిలో నివేదికలను చంద్రబాబు తెప్పించుకుని ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తారట. ఉచిత ఇసుక, మద్యం వంటి విషయాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఆరోపణలు ఎదుర్కొనడంతో వారిని కూడా జనం వద్దకు పంపాలన్నది చంద్రబాబు ప్రయత్నం. గత ఏడాది నుంచి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వారికి వివరించి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా నియోజకవర్గం పరంగా ఏమి మంచి జరిగిందో జనాలకు వివరించి వారిలో ఏదైనా అసంతృప్తి ఉంటే దానిని తొలగించే ప్రయత్నం చేయాలని చంద్రబాబు ఆలోచన. అయితే జనం నుంచి ఎలాంటి స్పందన వస్తుందన్నది ఎమ్మెల్యేలకు అంతుచిక్కడం లేదు.. చంద్రబాబు చేయించిన సర్వేల్లో ప్రభుత్వంపై సానుకూలత ఉన్నప్పటికీ ఎమ్మెల్యేల్లో ఎక్కువగా అసంతృప్తి ఉందని తేలింది. అందులో కొత్తగా ఎన్నికైన దాదాపు ఎనభై మంది ఎమ్మెల్యేల్లో అధిక శాతం కూడా ఉండటంతో వారిని ప్రజలతో మమేకం చేయాలని చంద్రబాబు ఈ కార్యక్రమాన్నితలపెట్టినట్లు కనపడుతుంది. దీంతో పాటు క్యాడర్ ను కూడా కలుపుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనగలిగితే ఎమ్మెల్యేలకు, క్యాడర్ కు మధ్య ఉన్న గ్యాప్ కూడా తొలగిపోతుందని భావిస్తున్నారు. ఎన్నికలకు ముందు హడావిడి కాకుండా నాలుగేళ్ల ముందు నుంచే చర్యలు తీసుకోవడంతో పాటు కార్యకర్తలను కూడా మోటివేట్ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యంగా కనిపిస్తుంది. మరి ఈ కార్యక్రమం ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది.

# 5 వేల ఎకరాల్లో..ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టు.

విజయవాడ, జూన్ 26,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అమరావతి అంతర్జాతీయ స్థా?యి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అమరావతిలో మౌలిక వసతుల ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తోంది. అమరావతిని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అలాగే స్పోర్ట్స్ సిటీ, అమరావతిలోక్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టనుంది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. అమరావతి కోసం అదనంగా భూమిని సమీకరించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి అదనపు భూసమీకరణకు ఏపీ కేబినెట్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.లో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక విషయాలు వెల్లడించారు. అమరావతిలో అదనపు భూ సమీకరణకు జులై నెలాఖరులో సీఆర్డీఏ నోటిఫికేషన్ ఇస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. అలాగే అదనపు భూ సమీకరణకు 2015 నాటి నిబంధనలే అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అమరావతిలో 5000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనున్నారు. అలాగే 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం 10 వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.మరోవైపు అమరావతి భవిష్యత్తు అవసరాల కోసం అదనంగా 45 వేల ఎకరాలు సమీకరించనున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాల్సి ఉంటుందన్న ఆయన.. ఈ నేపథ్యంలో ఎక్కువ భూమి అవసరమవుతోందన్నారు. మరోవైపు అమరావతిలో అనేక సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తోంది.రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో పలు కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అమరావతిలో భూములు కేటాయిస్తోంది. ఇప్పటి వరకూ సుమారుగా 74 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించారు. మూడేళ్లలోగా అమరావతి నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# పవన్ 2.0 ఎలా ఉంటుంది

నెల్లూరు, జూన్ 26, ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ మళ్లీ పొగలు సెగలుగక్కుతోందా అంటే?.. పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు సభ జరిగింది. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగం చుట్టూ ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. తేడా చేస్తే? తొక్కి నార తీస్తామన్న డిప్యూటీ సీఎం మాటల్ని గుర్తు చేస్తూ?. పవన్ మళ్ళీ అఫెన్సివ్ మోడ్‌లోకి వచ్చారా అంటూ చర్చించుకుంటున్నాయి రాజకీయవర్గాలు. వైసీపీ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారాయన. పోలీసులపై ఒత్తిడి తెస్తోందని, ఇలాంటి పరిస్థితిని సహించే ప్రసక్తే లేదని క్లారిటీగా చెప్పేశారు పవన్. గొంతులు కోస్తాం? అన్న బెదిరింపులు పిచ్చి ధోరణి అంటూ తీవ్రంగా స్పందించారాయన. అలాంటి అసాంఘిక వ్యాఖ్యలకు భయపడేది లేదని, శాంతిభద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. ఇప్పుడీ వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తున్న విశ్లేషకులు..ఏడాది తర్వాత పవన్ తీరు మారిందని చెప్పుకొస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా?. పాలన మీద, షూటింగ్స్‌పై దృష్టి పెట్టిన డిప్యూటీ సీఎం? ఇకనుంచి రాజకీయంగా విపక్షం మీద విరుచుకుపడేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని అంటున్నారు. సుపరిపాలనలో ఈ దిశగా సంకేతాలిచ్చినట్టు అంచనా వేస్తున్నారు పరిశీలకులు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళడమేకాకుండా? వైసీపీ ఆరోపణలకు దీటైన కౌంటర్స్ ఇచ్చే దిశగా పవన్ వ్యూహం సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గమనిస్తే? ఈ విషయం క్లియర్‌గా అర్థమవుతోందని అంటున్నారు.పవన్ వ్యాఖ్యల



ప్రకారం? గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, అవినీతి వ్యవహారాలను విస్తృతంగా ప్రస్తావించి ఇప్పుడు ప్రజలకు వివరించాల్సిన సమయం వచ్చింది. ఇక సైలెంట్‌గా ఉంటే లాభం లేదని, వైసీపీ తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నంలో ఉందని భావిస్తున్నారట పవన్. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిజాలను ప్రజల ముందుంచడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పవన్ అభిప్రాయపడుతున్నట్టు చెప్పుకుంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు పరిపాలన విషయంలో వేగంగా ఆడుగులు వేస్తుంటే?.దానికి తోడుగా పవన్ కూడా రాజకీయంగా వ్యూహాత్మక దూకుడు పెంచాలని నిర్ణయించుకున్నట్లు అంచనా వేస్తున్నారు పొలిటికల్ పండిట్స్. ప్రజా వేదికలపై ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతూ? ఆల్‌రౌండర్ పాత్ర పోషించేందుకు పవన్‌కళ్యాణ్ సిద్ధమైనట్టు చెప్పుకుంటున్నారు. ప్రజలకు మంచి చేయాలంటే? నిజాలను చెప్పాలి, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు బహిర్గతం చేయాలన్నది డిప్యూటీ సీఎం ప్లాన్ అట. వాస్తవాల మీద నిర్మితమైన పాలన జరిగితేనే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని సభలో అన్నారు పవన్ కళ్యాణ్. ఈ మాటలు కేవలం ఆయన వైఖరిని తెలియజేయడవే కాకుండా, ప్రతిపక్షాలపై స్పందించే కొత్త దిశను సూచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అటు వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన రకరకాల అవకతవకలపై దర్యాప్తు వేగం పెరుగుతోంది. వాటి సారాంశాన్ని రాజకీయ పరంగా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను పవన్ స్వయంగా తీసుకుంటున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. ఇందులో భాగంగా? రాబోయే రోజుల్లో ప్రెస్‌మీట్లు, పబ్లిక్ మీటింగ్స్ పెట్టే అవకాశం ఉందని అంటున్నారు. ఈ దిశగా జనసేన కార్యకర్తలకు కూడా సందేశాలు వెళ్ళబోతున్నాయట. మొత్తంగా సుపరిపాలన సభలో? పవన్ తన కొత్త రోల్ గురించి క్లియర్‌గా చెప్పినట్టే కనిపిస్తోందని అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

# కనిపించని కోనసీమ లీడర్లు...

కాకినాడ, జూన్ 26, అమలాపురం ఎమ్మెల్యేగా గెలిచి వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన విశ్వరూప్..అప్పుడు కీలకంగా వ్యవహరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మాత్రం ఆయన పార్టీ యాక్టివిటీకి దూరంగా ఉంటున్నారట. ప్రజా సమస్యల మాట అటు ఉంచితే క్యాడర్ కష్టసుఖాలను కూడా పట్టించుకోవడం లేదట. ఇదే జిల్లా నుంచి అప్పట్లో వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అప్పటి ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రస్తుతం సైలెంట్‌గా ఉంటూ ఎక్కడా కనిపించడం లేదు. పార్టీ కార్యక్రమాలను కూడా గాలికి వదిలేయడంతో ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీ యాక్టివిటీ లేకుండా పోయిందటఇక వైసీపీ రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న రామచంద్రపురానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్.. గత ఎన్నికల్లో తన తనయుడు పిల్లి సూర్య ప్రకాశ్‌కు టికెట్ ఇప్పించుకుని గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. కానీ కూటమి గాలికి ఓటమి తప్పలేదు. ఎంపీ బోస్ మాత్రం రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ కార్యక్రమంలో నేనున్నానని చెప్పుకునే విధంగా తన కొడుకుతో పాటు కనిపిస్తున్నారు. కేవలం నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. ఇక ఇదే జిల్లా నుంచి ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న మరొక నేత తోట త్రిమూర్తులు. మండపేట నియోజవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఆయన ఏడాదిగా తన నియోజకవర్గం వరకు అరకొరగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారట. అయితే తోట త్రిమూర్తులు పెద్దగా యాక్టీవ్‌గా కనిపించడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉన్నారట.గత ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా చేసి ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి. ఇటీవల కాలంలో జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇచ్చినప్పటికీ అది హోదాగానే ఫీల్ అవుతున్నారట ఆయన. పార్టీ కార్యక్రమాలు కానీ..ప్రజా సమస్యలపై పోరులో దూకుడు చూపించడం లేదంటున్నారు క్యాడర్.ఇక పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గం వైసీపీ పరిస్థితి చెప్పనవసరమే లేదు. అసలు ఆ లీడర్లు ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు. నేతలు ఎవరికి వారు బిజీ అయిపోవడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీ క్యాడర్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందట. కార్యకర్తలకు భరోసా ఇచ్చే నేత లేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో ఉన్నారట. ఇప్పటికైనా అంబేద్కర్ కోనసీమ జిల్లాపై పార్టీ అధినేత జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టాలని కోరుతున్నారట క్యాడర్. జిల్లాలో రాబోయే రోజుల్లో వైసీపీ యాక్టివిటీ స్పీడప్ అవుతుందో లేదో చూడాలి.

# గోదావరి జిల్లాల పర్యాటక కేంద్ర ప్రాజెక్టు ఈ అఖండ గోదావరి

## పర్యాటక కేంద్రంగా హేవలాక్ వంతెన

## మంత్రి కందుల దుర్గేష్

రాజమండ్రి,రూ. 94.44 కోట్ల అంచనా వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం శుభ సందర్భంగా భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ బ్రిడ్జి, బ్రిడ్జిలంక, పుష్కర్ ఘాట్, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ దేవాలయం,గోదావరి కాలువను సర్క్యూట్ గా ఏర్పాటు చేయనున్నాం. అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేసుకొని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను న్యూఢిల్లీలో కలిశాం..తొలి నుండిసంపూర్ణ సహకారం అందించి ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చారని అన్నారు.అఖండ గోదావరి ప్రాజెక్టుకు సహకరించినందుకు

కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు. సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు ఈ ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ చూపించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీలకు ధన్యవాదాలని అన్నారు. 127 ఏళ్ల క్రితం బ్రిటీష్ వారు నిర్మించిన హేవలాక్ వంతెనను సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. హేవలాక్ వంతెనను కొత్త రూపు తేవాలన్న ఆలోచనకు చాలా కాలంగా ప్రయత్నం జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రయత్నాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం వేస్తున్న తొలి మెట్టు అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమమని అన్నారు.

# ఇద్దరి కంటే తక్కువ పిల్లలు ఉంటే అనర్హత

## ఏపీలో జనాలు పెంచే కసరత్తు

తిరుపతి, జూన్ 26, రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో జనాభా ఆశించిన స్థాయిలో పెరగడం లేదని.. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రమాదం తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. తాజాగా తొలి వెలుగు సభలో సైతం దీనిపై గట్టిగానే హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ మాదిరిగా ఏపీలో సైతం జనాభా పెరగాల్సిందేనని తేల్చి చెప్పారు. దీనికోసం గట్టిగానే కృషి చేస్తామని అన్నారు. అందులో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉంటేనే పోటీకి అర్హత విషయాన్ని ప్రస్తావించారు. జనాభా పెరుగుదలపై చంద్రబాబు మాట్లాడడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల పలు వేదికలపై చంద్రబాబు ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో చంద్రబాబు దూరదృష్టితో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అర్థమవుతోంది.గతంలో ఇద్దరు హద్దు.. ఒకరు ముద్దు అన్న నినాదంతో జనాభా నియంత్రణ సాగింది. ఇద్దరికంటే ఎక్కువగా పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లోపోటీకి అనర్హులని తేల్చారు కూడా. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. జనాభా ఎక్కువగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా జనాభా నియంత్రణ కావడంతో పిల్లలు యువత సంఖ్య తగ్గుముఖం పట్టింది. నడివయస్కులతో పాటు వృద్ధుల సంఖ్య పెరిగింది. దీంతో ఉద్యోగ ఉపాధి మార్గాలు తగ్గుముఖం పట్టాయి. వాటి ప్రభావం అభివృద్ధి పై పడింది. అందుకే ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు పిల్లలను కనాలని పిలుపునివ్వడం కూడా ఆశ్చర్యం వేసింది. అయితే జనాభా పెరుగుదలతో అభివృద్ధి ముడిపడి ఉన్నందున సీఎం హోదాలో ఆయన ఈ వ్యాఖ్యలు తరచూ చేస్తున్నారు.ఉత్తరాది రాష్ట్రాలైన బీహార ఉత్తరప్రదేశ్లో జనాభా సంఖ్య అధిక సంఖ్యలో ఉంది. అక్కడ ఉద్యోగంతో పాటు ఉపాధి మార్గాలు కూడా పెరిగాయి. ప్రజల తలసరి ఆదాయం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రాజ్యాంగబద్ధ నిధులు కూడా అధికంగా ఆ రాష్ట్రాలకు వస్తున్నాయి. ఒక కుటుంబ ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని తలసరి ఆదాయాన్ని లెక్కిస్తారు. అయితే ఈ విషయంలో ఆ రెండు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. అందుకే చంద్రబాబు పదేపదే ఆ రెండు రాష్ట్రాల ప్రస్తావన తీసుకొస్తున్నారు. వీలైనంతమందిని ఎక్కువగా కనాలని సూచిస్తుండడం విశేషం.మరోవైపు జనాభా పెరుగుదల కోసం ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా పరిగణించేవారు. అయితే ఇప్పుడు జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకుగాను ఏపీ ప్రభుత్వం ఆ నిబంధనను తొలగించింది. దీనికి సంబంధించిన చట్ట సవరణ బిల్లును కూడా ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఈ నిబంధనను తీసుకొచ్చారు. అయితే సంతానోత్పత్తి రేటు తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరగడం వంటి కారణాలవల్ల ఏపీ ప్రభుత్వం ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. 2001లో ఏపీలో సంతాన ఉత్పత్తి సామర్థ్యం రేటు 2.6% గా ఉంది. ప్రస్తుతం అది 1.5 శాతానికి తగ్గిపోయింది. అందుకే చంద్రబాబు పదేపదే ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఏపీలో జనాభా పెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు, ప్రోత్సాహకాలు పెడుతున్నారు.

# ఆటో బోల్తా?పదిహేనుమంది కార్మికులకు గాయాలు

నెల్లూరు,సైదాపురం మండలం కలిచేడు వద్ద కూలీల తో వెళుతున్న ఆటో బోల్తా పడింది. ఘటనలో పదిహేనుమంది మైనింగ్ కార్మికులకు గాయాలు అయ్యాయి. సైదాపురం మండలం అనంతమడుగు నుండి పొదలకూరు మండలం కొనగలూరుకు కూలీలు వెళుతున్నారు. ఆటో కలిచేడు మసీదు వద్ద అదుపుతప్పి తూము లోకి వెళ్ళి బోల్తా పడింది. క్షతగాత్రుల్లో ఇద్దరు మగవారికి ఓ మహిళ కు తీవ్ర గాయాలు అయ్యాయి.

# ఏలూరు సబ్ జైలు ముదు మహిళ ఆత్మహత్యాయత్నం

ఏలూరు, ఏలూరు సబ్ జైలు వద్ద పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. గత కొన్ని రోజుల క్రితం భర్త సోమేశ్వరరావు (32) వేధిస్తున్నాడని భార్య లావేటి మోహిని, ఏలూరు మహిళ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టింది. భర్తను అరెస్టు చేయడం లేదని మనస్థాపానికి గురై గురువారం ఉదయం ఏలూరు సబ్ జైల్ వద్ద మోహిని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధిత మహిళను 108 వాహనంలో ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల విరాళం గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ



కర్నూలుకర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు మెడికవర్ హాస్పిటల్ వారు ముడు ఏసీ లను విరాళంగా అందజేసినట్లు తెలిపారుఆసుపత్రికి విరాళం ఇచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.× ఈ కార్యక్రమానికి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.శివబాల నగాంజన్, కర్నూలు మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్, డా.మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి.

**బ్రిడ్జి నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం చెల్లించాలి**

**ప్రజా చైతన్య యాత్రలో సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్.**



కడపకడప నగరం ఎర్రముక్కపల్లి భాకరాపేట వద్ద ఉన్న అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు.గురువారం నాడు సిపిఎం కడప నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఎర్రముక్కపల్లె వైపు పూర్తి కావచ్చాయని, కానీ అంగడి వీధి వైపు పనులు ఇంకా ప్రారంభం కాలేదన్నారు.భూసేకరణ, పరిహారం, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో కడప కార్పొరేషన్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తునారన్నారు. రెవెన్యూ, రైల్వే, కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్థలాల సేకరణ ఇంకా జరగలేదన్నారు. తక్షణమే స్థల సేకరణ పూర్తి చేసి పెండింగ్లో ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల పాత బ్రిడ్జి ద్వారా ప్రజల రాకపోకలు సాగుతున్నాయని ఆయన తెలిపారు. ఎర్రముక్కపల్లి నుంచి అంగడి వీధికి ఆటోలు వెళ్లే పరిస్థితి లేదన్నారు. దీని కారణంగా ప్రజలు ఆటోలకు అధిక డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు.పాత బ్రిడ్జి కింద ప్రజలు వెళ్లే సందర్భంలో కాళ్లు చేతులు దెబ్బలు తగలడం, గాయాల పాలవటం, అనారోగ్యానికి గురవటం జరుగుతుందన్నారు.ఇటీవల ఒక మహిళ వెన్నెముక దెబ్బతిని ఆసుపత్రి పాలైన పరిస్థితి ఉందన్నారు. అనేకమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే కార్పొరేషన్, రెవెన్యూ, రైల్వే అధికారులు అన్ని రకాల పనులను పూర్తి చేసి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, పార్టీ నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, కుమారస్వామి రెడ్డి, గోవిందు, నరసింహ, తిమ్మయ్య , లెనిన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### హాజ్, ఉమ్రా భక్తుల సౌకర్యం కోసం అసోసియేషన్ ఏర్పాటు

కర్నూలుఉమ్రా మరియు హజ్ యాత్ర కు వెళ్లే భక్తులకు మంచి సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు సౌత్ ఇండియా హజ్ మరియు ఉమ్రా అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఈ అసోసియేషన్ ను కర్నాటక రాష్ట్రంలో ప్రారంభించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తరించామని నిర్వహకులు తెలిపారు. ఈ అసోసియేషన్ ద్వారా భక్తులకు నాణ్యమైన సేవలు చేస్తామని వారు తెలిపారు. కొందరు ఏజెంట్ల రూపంలో హాజ్ యాత్రకు వెళ్లే భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అలాంటి ఇబ్బందులను నివారించేందు అసోసియేషన్ ఏర్పాటు చేశామన్నారు. హాజ్ కమిటీ డైరెక్టర్ మన్సూర్ మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఏమైనా సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి పరిష్కరిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో జాఫర్ మెహిద్దున్, షా ఫైషల్, మహమ్మద్ ఫయాజ్,సుల్తాన్, షేక్ ఫయాజ్, అబ్దుల్ జలీల్ తోపాటు సౌత్ ఇండియా నుంచి హజ్ టూర్ అపరేటర్స్ పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని





కర్నూలుఉల్లిండకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం మాట్లాడుతూ తాత్కాలిక ఆనందం కోసం సరదాగా ప్రారంభమయ్యే మాదక ద్రవ్యాల వినియోగం క్రమంగా వ్యక్తులను బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేస్తుందని, మత్తు పదార్థాలు తీసుకున్న వారి మెదడులో డోపమైన్,సెరటోనీస్ అనే ఉత్ప్రేరకాలు విడుదల అవుతాయని,తద్వారా శరీరం ఉత్తేజంగా ఉన్నట్లు అనిపించిన కాసేపటికి మళ్ళీ మళ్ళీ తీసుకోవాలనిపిస్తుందని క్రమంగా మానసిక,ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని,మెదడుపై తీవ్రమైన ప్రభావం చూపి శ్రద్ధ,ఏకాగ్రత,జ్ఞాపకశక్తిని దెబ్బతీయడమే కాకుండా చురుకుదనాన్ని తగ్గిస్తుందని, మత్తు పదార్థాలు సేవించిన తరువాత వ్యక్తుల్లో భ్రమలు మొదలై నేరప్రవృత్తి పెరగడంతో పాటు ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు వస్తుంటాయని దీంతో తమను తాము గాయపరచుకోవడమే కాకుండా దాడులు,హత్యలు,దొంగతనలు వంటి నేరాలకు ఒడిగట్టే ప్రమాదము ఉందని తెలిపారు మాదక ద్రవ్యాల వినియోగం ప్రజల శాంతి జీవితలపై ,సామాజిక శాంతి,అభివృద్ధి,పెరుగుదలపై ప్రభావము చూపిస్తుందని .మానసిక ,శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్. నవీన్ కుమార్, హెడ్ మాస్టర్ లీలావతి, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, హైమావతి, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు మద్దమ్మ, ఆరోగ్య కార్యకర్త పద్మావతి మరియు ప్రాజెక్షనీస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# విశేషపూజలు



శ్రీశైలంఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వర్ణరథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజాదికాలు నిర్వహించబడ్డాయి.ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున ముందుగా శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.కాగా వర్షం కారణంగా స్వర్ణరథోత్సవం నిలుపుదల చేయబడింది.ఈ పూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమములో కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.ఈ పూజాదికాలలో ఆలయ అధికారులు, అర్చకస్వాములు తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# మాది మంచి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటా, మీ అభివృద్ధి నిధుల కొరత లేదు,

**మీరు విభిన్న ప్రతిభావంతులు, ఎవరికీ తక్కువ కాదు.**

**రాష్ట్రంలోనే మొట్టమొదటి దివ్యాంగుల ప్రత్యేక క్యాంప్ నంద్యాలలోనే**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దివ్యాంగులకు మేలుచేస్తా.**

**దివ్యాంగుల, వృద్ధుల ప్రత్యేక శిబిరంకు విశేష స్పందన- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**








కర్నూలుసమాజంలో అందరికి సమానంగా గౌరవంగా, ధైర్యంగా దివ్యాంగులు ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నాయని, ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని, మీరు విభిన్న ప్రతిభా వంతులు ఎవరికీ తక్కువ కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాలోని దివ్యాంగులకు మేలు చేస్తానని, రాష్ట్రంలోనే మొట్టమొదటి దివ్యాంగులు, వృద్ధుల ప్రత్యేక శిభిరాలు నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించి, వారికి అవసరమైన పరికరాలు కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని మాది మంచి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల మున్సిపల్ టౌన్ హల్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ంఆఎఖ పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ంఒఎఓఅూ) సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక దివ్యాంగుల, వృద్ధుల శిబిరంను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో, యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు తాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ ప్రత్యేక దివ్యాంగుల, వృద్ధుల శిబిరాలు మంజూరు చేయించడం జరిగిందని, గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో దివ్యాంగులను పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలోనే దివ్యాంగులకు మూడు వేల పెన్షన్ ఆరువేల రూపాయలు చేసి ఆధుకున్నారని అన్నారు. అర్హులు ఈ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.ఈ శిబిరాలు నంద్యాల జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రాల్లో నిర్వహించి, అర్హులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి ంఆఎఖ పథకం ద్వారా ఉచితంగా సహాయ పరికరాలు బ్యాటరీ ఆధారిత మోటారు ట్రై సైకిల్, చేతితో నడిపే ట్రై సైకిల్, వీల్ చైర్, హియరింగ్ ఎయిడ్స్, వాకింగ్ స్టిక్స్, కృతిమ అవయవాలు అందజేయడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహాయ, సహకారం నంద్యాల పార్లమెంట్ ప్రజలపై ఉందని వారి ప్రోత్సాహంతో జిల్లా ప్రజలకు మేలు చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ ఎ డి ఎ పాతిమా, సూపరెంటెండెంట్ సాల్మన్, నంద్యాల ఎం పి డి ఓ సుగుణ శ్రీ, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, నంద్యాల డివిజన్ వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్. జి. రవికృష్ణ, అధ్యక్షులు ఎం పి వి రమణయ్య, వికలాంగుల ఉద్యోగ సంఘం నాయకులు చంద్రశేఖర్, జపారుద్దిన్, డి ఆర్ డబ్ల్యూ ఎ అధ్యక్షులు డి పి మస్తాన్, సుబ్బారావు, తదితర దివ్యాంగ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. నంద్యాల, గోస్పాడు మండలాలతో పాటు, నంద్యాల పట్టణంలోని వందలాది మంది దివ్యాంగులు, వృద్ధులు ఈ శిబిరంలో పాల్గొని వారికి అవసరమైన పరికరాల కోసం దరఖాస్తులు అందించారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సీ క్యాడెట్స్ 25 మంది విద్యార్థులు వృద్ధులు, దివ్యాంగులకు సేవలందించారు.

# వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**రెవిన్యూ రికార్డులను పటిష్టంగా నిర్వహించాలి**

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్**

పగిడ్యాల, మండలంలో ప్రజల సమస్యలను వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మండల అధికారులను ఆదేశించారు. గురువారం పగిడ్యాల మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జేసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డు రూము, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. తాసిల్దార్ మరియు సిబ్బంది రోజువారి కార్యక్రమాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను అందించాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, రీ సర్వే అంశాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ప్రజల సమస్యల పట్ల ఎలాంటి అశ్రద్ధ వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు, డీటీలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. బంగి శ్రీధర్

కర్నూలుసచివాలయ ఉద్యోగులకు చేపట్టిన రేషనలైజేషన్ ప్రక్రియ శాస్త్రీయంగా పూర్తయిన తర్వతనే బదిలీలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్ స్పష్టం చేశారు. వివిధ ఫంక్షనరీస్ కు సరైన జాబ్ చార్ట్ లేకపోవడం మరియు పదోన్నతులపై సర్వీస్ రూల్స్ లేకపోవడం వంటి పరిపాలనా లోపాలతో లక్షలాది ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రొబేషన్ డిక్లరేషన్ లో గత ప్రభుత్వ కాలయాపన నుంచి సీపీటీ పరీక్షను రద్దు చేయడం వరకూ సచివాలయ ఉద్యోగులకు అండగ ఉన్నది ఏపీజీఈఏ సంఘమేమని ఆయన తెలిపారు. సుపరిపాలనే ధ్యేయంగా ఉన్న కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు తగురీతిలో న్యాయం చేయాలని ఆయన కోరారు. కర్నూలు బీక్యాంపు లోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా ప్రకటనలో జిల్లా సెక్రటరీ సురేష్ రెడ్డి, సిటీ? సెక్రటరీ చెన్న కృష్ణ పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190